RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, జూన్ 14, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 56 | పేజీలు: 8 | వెల : రూ.1

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

## తుమ్మల ఫోన్ కాల్స్, లొకేషన్ డేటా వివరాలు సేకరించిన సిట్

**హైదరాబాద్, జూన్ 13:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈరోజు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేసింది.

- మిగతా 2వ పేజీలో



## మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం

### చీపురు పట్టి, నీళ్లు చల్లి క్లాస్‌రూమ్‌ను అద్దంలా మార్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్

రాజన్న సిరిసిల్ల: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టి తరగతి గదులను ఊడ్చి, పైపుతో నీళ్లు చల్లి, తుడిచి పరిశుభ్రంగా మార్చారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బండి సంజయ్ పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. చాలా చోట్ల కార్యకర్తలు సొంతంగా చీపుర్లు, మగ్గులు, బకెట్లు, క్లాత్‌లు తీసుకువచ్చి తరగతి గదులను శుభ్రం చేయడం విశేషంగా కనిపించింది.

ఈ కార్యక్రమంలో భాగంగా కుసుమ రామయ్య జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చేరుకున్న బండి సంజయ్, తరగతి గదిలోని ప్రతి మూలను పరిశుభ్రం చేశారు. విద్యార్థులు కూర్చునే

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ, ఏపీలో వాన బీభత్సం

**హైదరాబాద్, విశాఖపట్టణం, జూన్ 13 (వాయిస్ టుడే ) :** తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శుక్రవారం సాయంత్రం నుంచే తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం మొదలైంది. హైదరాబాద్ వాతావరణ శాఖ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తూ ప్రజలు అప్రమత్తం చేసింది. ముఖ్యంగా అర్ధరాత్రి వరకు ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మహబూబాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, యాదాద్రి జిల్లాల్లో వాన తీవ్రత అధికంగా ఉంది. ఈ జిల్లాల్లో గంటకు 60కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన జిల్లాలకు కూడా వర్ష సూచన ఉండటంతో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.



### హైదరాబాద్‌లో రోడ్లన్నీ జలమయం

హైదరాబాద్ మహానగరంలో రాత్రి వేళలో ఆకాశం మేఘావృతమై కుండపోత వర్షం కురిసింది. ఉరుములు,మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానకు నగరంలోని రహదారులన్నీ జలమయమ్యాయి. ఎర్రగడ్డ, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్ వంటి ప్రాంతాల్లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.బేగంపేట, ప్యాట్నీ సెంటర్, జేబీఎస్, సికింద్రాబాద్, ఉప్పల్, ఎల్బీనగర్ వంటి ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే వాహనదారులు వర్షం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్, మహబూబ్‌నగ్, గద్వాల్, నారాయణపేట జిల్లాలకు ఎల్లో అలర్ట్ కొనసాగుతోంది . సిద్ధిపేట, సిరిసిల్ల, భువనగిరి కరీంనగర్, కామారెడ్డి జిల్లాల్లో కూడా ఉరుముల వర్షం పడవచ్చు. సంగారెడ్డి, మేడ్చల్ పరిసరాల్లో కూడా వాతావరణం చల్లబడి వర్షం కురుస్తోంది.

### ఆంధ్రప్రదేశ్‌లో పిడుగుల వాన

ఆంధ్రప్రదేశ్ వాసులను కూడా అమరావతి వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మన్యం, అల్లూరి, విజయనగరం జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. అరకు, అనంతగిరి, బొబ్బిలి, సాలూరు, వంటి ప్రాంతాల్లో ప్రజలకు బయటకు రాకూడదని సూచించారు.ఏపీలోని ఉత్తర కోస్తా ప్రాంతాల్లో గంటకు 40–50కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని అంచనా. పిడుగులు పడే అవకాశం ఉందని చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఉండొద్దని అధికారులు హెచ్చరించారు. ప్రధానంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో వాతావరణం మరింత ఆందోళనకరంగా ఉంది. వాతావరణంలో ఏర్పడిన ద్రోణి, గాలుల కలయిక వల్ల తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి ఏర్పడింది. వేసవి తాపం తర్వాత ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు మారడం వల్ల మేఘాలు వేగంగా కేంద్రీకృతమయ్యాయి. దీని వల్ల తక్కువ సమయంలోనే అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వర్షాల తీవ్ర కొనసాగవచ్చు. వచ్చే 24 గంటలపాటు అల్పపీడన ప్రభావం వల్ల వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ప్రయాణాలను వాయిదా వేసుకోవడం లేదా వాతావరణ అప్‌డేట్స్ చూసుకొని బయల్దేరడం మంచిది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మున్సిపల్ అధికారుల సూచనలు పాటించాలి. వాహనదారులు మ్యాన్ హోల్స్ , నీరు నిలిచే ప్రాంతాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పిడుగుల సమయంలో ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాడకం తగ్గించాలి.



## ఖమ్మంలో గాయత్రీ రవి టార్గెట్

**ఖమ్మం, జూన్ 13, (వాయిస్ టు) :** ఖమ్మం జిల్లాలో విజిలెన్స్ దాడులు కలకలం రేపుతున్నాయి. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అలియాస్ గాయత్రి రవికి చెందిన కంపెనీల మీదే వరుసబెట్టి జరుగుతుండటం పొలిటికల్ హాట్ అవుతోంది. ఇదంతా నిజంగానే అక్రమాల వెలికితీత కోసం జరుగుతోందా...? లేక రాజకీయ కక్ష సాధింపులో భాగమా అన్న అనుమానాలు అన్ని వర్గాల్లో పెరుగుతున్నాయట. వరంగల్ జిల్లాకు చెందిన వద్దిరాజు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో గ్రానైట్ వ్యాపారం ఉంది. బీసీ కాపు సామాజిక వర్గానికి చెందిన రవిమొదట్లో కాంగ్రెస్ అభిమానిగానే ఉన్నారు. 2018లో ఆ పార్టీ వరంగల్ తూర్పు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చిందిగానీ విజయం సాధించలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరాక రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించారు కేసీఆర్. ఆ పదవీకాలం రెండేళ్ళే కావడం, ముగిసిపోవడంతో తిరిగి ఆయనకే రెన్యువల్ చేశారు. ఈ పరిస్థితుల్లో 2024 లోక్‌సభ ఎన్నికల్లో వద్దిరాజును తమ పార్టీ తరఫున ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయించాలని అనుకున్నారట కాంగ్రెస్‌లోని కొందరు. అందుకు ఆయన ఒప్పుకోకపోగా బీఆర్ఎస్‌కు అండగా ఉంటున్నారన్న కోపంతో అధికార పార్టీ ఇప్పుడు టార్గెట్ చేసిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి పొలిటికల్ సర్కిల్స్‌లో. కేసీఆర్, హరీష్‌రావు లాంటి అగ్ర నాయకులకు దగ్గరగా ఉండే గాయత్రి రవిని బీఆర్ఎస్‌కు దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ క్రమంలోనే కొద్ది రోజులుగా ఆయనకు చెందిన గ్రానైట్ కంపెనీల్లో విజిలెన్స్ దాడులు జరుగుతున్నాయన్న ప్రచారం నడుస్తోంది.ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని గ్రానైట్ క్వారీల్లో ముమ్మరంగా

- మిగతా 2వ పేజీలో



## హస్తినకు రాములమ్మ...

**హైదరాబాద్, జూన్ 13, (వాయిస్ టుడే ):** తెలంగాణ కాంగ్రెస్ నేత విజయశాంతి పార్టీ వైపు చూడటం లేదు. పదవిలో ఉన్నప్పుడూ, లేనప్పుడూ అంతే. కాంగ్రెస్ పార్టీ విజయశాంతికి పిలిచి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. కానీ ఎమ్మెల్సీ పదవితో ఆమె సంతృప్తికరంగా లేనట్లు కనపడుతుంది. తన రేంజ్ కు మంత్రి పదవి దక్కాలన్న యోచనలో విజయశాంతి ఉన్నారని చెబుతున్నారు. అందుకే విజయశాంతి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. శాసనమండలి సమావేశాలకు మాత్రమే హాజరవుతూ మొక్కుబడిగా ప్రశ్నలు వేస్తున్నారు. మొన్న జరిగిన శాసనమండలి సమావేశంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడి మరోసారి విజయశాంతి తన అక్కసును వెళ్లగక్కారు.కాంగ్రెస్ లో త్వరలో మంత్రి వర్గ విస్తరణ జరగనుందన్న ప్రచారం ఎప్పటి నుంచో జరుగుతుంది. అయితే అన్ని రకాల అర్హతలున్న తనకు మంత్రి పదవి ఎందుకు దక్కడం లేదన్నది ఆమె సన్నిహితుల వద్ద ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. నిజానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో విజయశాంతి పేరు రావడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. అసలు విజయశాంతి పేరును ఎవరూ ఊహించ లేదు. ఢిల్లీలో ఉండి మల్లికార్జున ఖర్గేను కలిసినప్పటికీ ఆమె పేరు ఖరారు చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎవరూ భావించలేదు. నేరుగా హైకమాండ్ ను కలసి తనకు ఎమ్మెల్సీ పదవిని తెచ్చుకున్న ఘనత విజయశాంతిది. ఇప్పటికే ఢిల్లీకి వెళ్లి అనేక మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నేరుగా రాహుల్ ను కలసి తమకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో రాములమ్మ కూడా హస్తిన బాట పడుతున్నారన్న టాక్ వినపడుతుందిఎమ్మెల్సీ వచ్చిన ఆనందం మాత్రం ఆమెలో కనిపించడం లేదు. తాను మంత్రి పదవికి పూర్తి స్థాయిలో అర్హత కలిగిన నేతనంటూ మరోసారి ఢిల్లీకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈసారి కూడా ఇక్కడి నేతలతో సంబంధం లేకుండా నేరుగా ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ ను కలసి తన మంత్రి పదవి చర్చించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. తనకు మంత్రి పదవి ఇస్తే తాను పార్టీకి ఏం చేయదలచుకున్నానో.. కూడా హైకమాండ్ కు నివేదించేందుకు ఒక బ్లూ ప్రింట్ ను కూడా సిద్ధం చేసుకున్నట్లు చెబుతున్నారు. మొత్తం మీద విజయ శాంతి ఎమ్మెల్సీగానే

- మిగతా 2వ పేజీలో

ఏపీలో 6, తెలంగాణలో 4..

## మూడు ముక్కలుగా లోక్‌సభ నియోజకవర్గాలు

**విజయవాడ, జూన్ 13, (వాయిస్ టుడే ):** దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి తాజాగా నియోజకవర్గాల పునర్విభజన అంశానికి సంబంధించి కీలక ప్రతిపాదనలతో సిఫార్సులు చేసింది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 824 నియోజకవర్గాలకు పెంచాలని పేర్కొంది. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ప్రస్తుతం ఉన్న 543 నియోజకవర్గాలలోని 59 స్థానాలను రెండుగా, 111 స్థానాలను మూడు నియోజకవర్గాలుగా విభజించాలని సూచించింది. నియోజకవర్గాల విభజనకు.. గత ఎన్నికల్లో పోలింగ్ శాతంతో పాటుగా పట్టణ, ఎస్సీ, ఎస్టీ, మహిళల జనాభా సహా పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచనలు చేసింది. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలు నియోజకవర్గాలు మూడుగా, రెండుగా విభజించాలని సూచించింది.ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, రాజంపేట, కడప, అనంతపురం, కర్నూలు, నంద్యాల నియోజకవర్గాలను మూడుగా, మచిలీపట్నం నియోజకవర్గాన్ని రెండుగా చేయాలని సూచించింది. తెలంగాణ విషయానికి వస్తే.. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్క?్కజ్‌గిరి, మెదక్‌లను మూడుగా, చేవెళ్లను రెండుగా విభజించాలని సిఫార్సు చేసింది. దీని ప్రకారం నియోజకవర్గాలను విభజన వల్ల 2.32% ఓటింగ్ పెరుగుతుందని.. 2.23 కోట్ల మంది అదనంగా ఓటేస్తారని చెబుతున్నారు. తాజా సిఫార్సుల్ని బట్టి నియోజకవర్గాలను విభజిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 3.52%, తెలంగాణలో 6.55% ఓటింగ్ పెరిగే అవకాశం ఉంటుందంటున్నారు. జనాభా, పట్టణీకరణ, ఎస్సీ జనాభా, ఎస్టీ జనాభా, భాషాపరమైన పోలరైజేషన్, భాషాపరమైన వైవిధ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.ప్రధాని ఆర్థిక సలహామండలి సమర్పించిన సిఫార్సుల్లో తెలుగు రాష్ట్రాల నుంచి

మిగతా 2లో




## నయా స్ట్రాటజీతో జనసేనాని

**విజయవాడ, జూన్ 13, (వాయిస్ టుడే ):** జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన ఆలోచన అంతా కొత్త ఓటు బ్యాంకుపైనే ఉంది. యువ ఓటర్లపైనే ఆయన ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. వచ్చే ఎన్నికల నాటికి కొత్తతరం ఓటర్లు లక్షల సంఖ్యలో వస్తారు. వారే ఎన్నికల్లో విజయానికి కీలకంగా మారనున్నారు. గెలుపులో యువత కీలక భూమిక పోషిస్తుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అందుకే తనకు కులాలు అంటగట్టవద్దని పదే పదే కోరుతున్నారు. తనను ఒక కులానికే ముద్ర వేసి చూడవద్దని, అందరూ ఓట్లు వేస్తేనే తాను గెలిచానని పవన్ కల్యాణ్ పదే పదే గుర్తు చేస్తున్నారు. దీని వెనక పవన్ ఆలోచన రాబోయే యువతరం ఓట్లను ఆకట్టుకునేందుకేనన్నది ఆయన నయా స్ట్రాటజీగా తెలుస్తుంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చంద్రబాబును పక్కన పెడితే .. టీడీపీలో

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# ఖమ్మంలో గాయత్రీ రవి టార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీలు చేపట్టారు. అయితే ఇవి ఎక్కడా బయటికి ఎక్స్‌పోజ్ అవకుండా జాగ్రత్త పడ్డారట అధికారులు. మరోవైపు కొంతకాలంగా... ఖమ్మం జిల్లా కారును గాయత్రి రవి, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల, సండ్ర వెంకటవీరయ్య కలిసి నడిపిస్తున్నారు. ఇందులో కీలకంగా ఉన్నందునే గాయత్రి రవి టార్గెట్ అయ్యారా అన్న అనుమానాలు కూడా చాలామందికి ఉన్నాయట. జిల్లాలో ఉన్న ముఖ్యమైన ప్రతిపక్ష నాయకులు ఒక్కొక్కరిని టార్గెట్ చేసేలా అధికార పార్టీ పావులు కదుపుతోందన్నది బీఆర్ఎస్ అభిప్రాయం. అటు గతంలో కాంగ్రెస్ నేతలకు అత్యంత ఆప్తుడిగా ఉండేవారు రవి. ప్రస్తుతం రాష్ట్రంలో కీలక మంత్రిత్వ శాఖను నిర్వహిస్తున్న ఒక మినిస్టర్‌కు అప్పట్లో రైట్ హ్యాండ్‌లా ఉండేవారాయన. ఇప్పుడు తనకు ఎదురవుతున్న సమస్యలు, వేధింపుల గురించి వద్దిరాజు రవిచంద్ర సదరు మంత్రికి చెప్పుకున్నా నా చేతిలో ఏమీ లేదని ఆయన అన్నట్టు తెలిసింది. మరోవైపు వచ్చే అసెంబ్లీ... ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యే సీట్లో రవి పోటీ చేస్తారన్న ప్రచారం సైతం ఉంది. ఇక ఆయన గ్రానైట్ క్వారీలతో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ బంధువులు నిర్వహిస్తున్న దుకాణ సముదాయానికి కూడా అధికారులు నోటీసులు ఇచ్చారట. వాటి వెనుక సైతం అధికార పార్టీ నేతల వత్తిడి ఉందని ఆఫ్ ద రికార్డ్‌లో అజయ్ అంటున్నారట. అయితే దాన్ని ఇష్యూ చేయడం వల్ల వచ్చే ప్రయోజనం కూడా ఏమీ ఉండదన్నది ఆయన అభిప్రాయం. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా పాలిటిక్స్‌లో అజయ్ వర్సెస్ గాయత్రి రవి అన్నట్టుగా కూడా వ్యవహారాలు నడిచాయి. ఆ సంగతి ఎలా ఉన్నా ప్రస్తుతం నడుస్తున్న విజిలెన్స్ వ్యవహారాలను గాయత్రి రవి ఎలా ఎదుర్కొంటారోనని చూస్తున్నాయి రాజకీయవర్గాలు.

# మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

బెంచీలు, టేబుళ్ల కింద పేరుకుపోయిన దుమ్మును తొలగించారు. అనంతరం నీళ్ల చల్లి గదిని శుభ్రం చేసి, పాఠశాల ఆవరణలో కూడా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ పాలన 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలను కలుస్తూ సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం ద్వారా పరిశుభ్రంగా మార్చాలని నిర్ణయించామని చెప్పారు. "మన పాఠశాలలను మనమే శుభ్రం చేసుకుందాం" అనే సందేశంతో రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆహ్వానించగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. ప్రతి పాఠశాలను ఎవరు శుభ్రం చేయాలనే అంశంపై ముందస్తుగా సమీక్ష సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తన సంకల్పమని పేర్కొన్న బండి సంజయ్, ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తామని వెల్లడించారు. అలాగే పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను తన వేతనం నుంచి చెల్లిస్తానని తెలిపారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలను త్వరలో సమీక్షించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదే విధంగా విద్యార్థుల నమోదు పెంపు కోసం సోమవారం నుంచి గ్రామాలు, మండలాల వారీగా ప్రత్యేక అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసేందుకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఏపీలో 6, తెలంగాణలో 4..

# మూడు ముక్కలుగా లోక్‌సభ నియోజకవర్గాలు

(మొదటి పేజీ తరువాయి)

మూడుగా విభజించే లోక్‌సభ నియోజకవర్గాల్లో ఆరు నగరాలు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ నియోజకవర్గం భాషాపరమైన పోలరైజేషన్ స్కోర్ 0.12 ఉంది. హైదరాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉర్దూ మాట్లాడేవారు 10.66 లక్షలమంది ఉన్నారు.. తెలుగు మాట్లాడేవారు 28శాతం, హిందీ మాట్లాడేవారు 5.15శాతం ఉన్నారు. ఈ మేరకు హైదరాబాద్ నియోజకవర్గాన్ని మూడుగా విభజించాలని సిఫార్సు చేసింది. ఇలా భాషాపరమైన పోలరైజేషన్ ఉన్నచోట్ల ఓటింగ్ శాతం 11 నుంచి 13 శాతం అధికంగా నమోదవుతుందని భావిస్తున్నారు.. ఇక సికింద్రాబాద్‌లో పోలరైజేషన్ స్కోర్ (0.120)గా ఉంది. హైదరాబాద్ నియోజకవర్గాన్ని మూడుగా విభజిస్తే.. ప్రతి నియోజకవర్గంలో 27.87 పర్సంటేజ్ పాయింట్ల మేర ఓటింగ్ పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. సికింద్రాబాద్‌ను మూడుగా విభజిస్తే 26.93 పర్సంటేజ్ పాయింట్లు వస్తాయని భావిస్తున్నారు.ఏపీ విషయానికి వస్తే.. నంద్యాల (0.117), రాజంపేట (0.114), కడప (0.105), విశాఖపట్నం (0.052) పోలరైజేషన్ ఉంది. విశాఖపట్నం నియోజకవర్గాన్ని మూడుగా విభజిస్తే 15.88 పర్సంటేజ్ పాయింట్లు, కడప నియోజకవర్గం విభజనతో 15.39 పర్సంటేజ్ పాయింట్లు, రాజంపేట 14.47 పర్సంటేజ్ పాయింట్లు, నంద్యాల 14.22 పర్సంటేజ్ పాయింట్ల మేర ఓటింగ్ పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రధాని ఆర్థిక సలహామండలి సమర్పించిన సిఫార్సుల ప్రకారం పెద్ద రాష్ట్రాల్లో సీట్లు 50శాతం పెరగనున్నాయి. చిన్న రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను నేరుగా రెట్టింపు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ సీట్లు 25 నుంచి 38కి, తెలంగాణ లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కు, కర్ణాటక సీట్లు 28 నుంచి 42కు, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి, కేరళ లోక్ సభ సీట్లు 20 నుంచి 30కి పెరుగుతాయి. అన్ని నియోజకవర్గాలను కాకుండా170 నియోజకవర్గాలను విభజిస్తే సరిపోతుందని సిఫార్సు చేశారు. అందుకే 59 నియోజకవర్గాలను రెండుగా.. 111 నియోజకవర్గాలను 3గా చేయాలని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో మరోసారి నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందంటున్నారు.

# నయా స్ట్రాటజీతో జనసేనాని

(మొదటి పేజీ తరువాయి)

లోకేశ్, వైసీపీలో జగన్, జనసేనలో పవన్ అందరూ చిన్న వయసు వాళ్లే. అందరికంటే లోకేశ్ వయసులో చిన్న అయినప్పటికీ రాజకీయాల్లోకి వచ్చేసరికి మిగిలిన ఇద్దరూ కూడా యూత్ లీడర్ల కిందే లెక్క. అయితే ఈ ముగ్గురిలో యూత్ తనకు కనెక్ట్ అవ్వాలన్నది జనసేనాని ఆలోచనగా ఉంది. పవన్ కల్యాణ్ పై అవినీతి ముద్ర లేదు. మాట మీద నిలబడి ఉండరన్న పేరు తప్ప.. పవన్ కల్యాణ్ పై రెటువంటి చెడు అభిప్రాయం లేదు. మరొకవైపు పవన్ కల్యాణ్ ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తారని, రాజకీయాల కంటే ఎక్కువగా అభివృద్ధి పనులపై ఫోకస్ పెడతారన్న పేరు తెచ్చుకోవాలన్న తాపత్రయంలో పవన్ కల్యాణ్ ఉన్నారు.ఇప్పటికే ఓటర్ల సమగ్ర సవరణ ప్రారంభం కానుంది. చాలా వరకూ ఓట్లు పోతాయి. 2029 ఎన్నికల్లో కొత్త ఓటర్లు వచ్చి చేరతారు. వారిని టార్గెట్ చేసుకుని తాను ముందుకు వెళితే గత ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే వస్తాయని పవన్ కల్యాణ్ అంచనా వేస్తున్నారు. తమిళనాడులో విజయ్ కు యువత, మహిళలు ఎక్కువగా కనెక్ట్ కావడంతోనే పార్టీ పెట్టిన ఏడాదిన్నరకే అధికారంలోకి వచ్చారు. అలాంటిది ప్రయత్నిస్తే తాను ఎందుకు కాలేనన్న నమ్మకంతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అందుకే ఆయన సొంత సామాజికవర్గాన్ని కూడా దూరం చేసుకునేందుకు సిద్ధమయ్యారన్న టాక్ జనసేన వర్గాల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. మొత్తం మీద పవన్ కల్యాణ్ యువతను ఎంత మేరకు ఆకట్టుకుంటారన్నది భవిష్యత్ లో తేలనున్నప్పటికీ ఆయన ఆలోచన మాత్రం విభిన్నంగా సాగుతుందనే చెప్పాలి.

# హస్తినకు రాములమ్మ...

(మొదటి పేజీ తరువాయి)

ఊహించని విధంగా అయినప్పుడు మంత్రి కావడంలో పెద్దగా ఎవరూ నోరు వెళ్లబెట్టాల్సిన పనిలేదంటున్నారు సొంత పార్టీ నేతలు.

**ఆగని అంతర్గత పోరు**

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కారానికి గురయింది. అయితే అందుకు తెలంగాణాలో నమోదయిన కేసు కారణమని ఎన్నికల అధికారులు తిరస్కరించారు. అఫడవిట్ లో కేసు గురించి పేర్కొనకపోవడంతో మధ్యప్రదేశ్ బీజేపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల అధికారులు మీనాక్షి నామినేషన్ ను తిరస్కరించారు. అయితే తెలంగాణలో ఆమెపై కేసు నమోదు కాలేదు. కేవలం ఒక కేసులో న్యాయస్థానం సమన్లు మాత్రమే జారీ చేసింది. ఇవన్నీ పక్కన పెడితే అసలు తెలంగాణలో మీనాక్షి నటరాజన్ పై కేసు ఉన్నట్లు మధ్యప్రదేశ్ బీజేపీ నేతలకు ఉప్పు అందించిందెవరు? అన్నదే ఇప్పుడు పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.మీనాక్షి నటరాజన్ స్ట్రయిట్ ఫార్వార్డ్ నేత. నిరాడంబరంగా ఉంటారు. ఖరీదైన జీవితాన్ని కూడా ఆశించరు. దీపా మున్షీ దాస్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీనాక్షి నటరాజన్ కు తెలంగాణ కాంగ్రెస్ ఇన్ ఛార్జి బాధ్యతలను అప్పగించింది. ఆమె తెలంగాణ కాంగ్రెస్ లో ఇన్ ఛార్జి పదవి తీసుకున్న వెంటనే ఒకే మాట చెప్పారు. పార్టీకి నమ్మకంగా ఏళ్ల నుంచి పనిచేసిన వారికే ప్రథమంగా గుర్తింపు ఉంటుందని, ఎన్నికలకు ముందు వచ్చిన వారికి పదవులు తర్వాత ఇస్తామని నిర్మొహమాటంగా చెప్పారు. దీంతో పాటు ఆమె కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం జరగలేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు పార్టీ నాయకత్వానికి నివేదికలను అందిస్తున్నారన్న అనుమానం ఇక్కడి నేతలకు ఉంది.మీనాక్షి నటరాజన్ పార్టీ ఇన్ ఛార్జిగా పదవి బాధ్యతలను తీసుకున్న తర్వాత తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీలో శత్రువులు పెరిగారన్నది అంతే వాస్తవం. మధ్యప్రదేశ్ బీజేపీ నేతలు సయితం నామినేషన్ తిరస్కారానికి గురైన తర్వాత మీడియాతో మాట్లాడుతూ తమకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఇచ్చిన సమాచారం మేరకు ఫిర్యాదు చేశామని చెప్పారు. అయితే మీనాక్షి నటరాజన్ పై బీజేపీ నేతలకు సమాచారం ఇచ్చిందెవరు? అన్నదానిపై ఇప్పుడు కాంగ్రెస్ లో పోస్టుమార్టం జరుగుతుంది. కానీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఎవరూ సమాచారం ఇవ్వలేదని, కేవలం తెలంగాణ బీజేపే నేతలు ఇచ్చిన సమాచారంతోనే వారు ఫిర్యాదు చేశారంటున్నారు. మొత్తం మీద మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ తెలంగాణ కాంగ్రెస్ లో ప్రకంపనలు పుట్టిస్తుంది.




# పబ్లిక్ గార్డెన్ టూ లక్డీకాపూల్ 1.5 కిలోమీటర్ల వై షేప్‌లో ఫ్లైఓవర్

**హైదరాబాద్ జూన్ 13, (వాయిస్ టుడే ):** హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా కోర్ సిటీ పరిధిలోని నాంపల్లి, అసెంబ్లీ, లక్డీకాపూల్ మార్గాల్లో నిత్యం నరకంగా మారుతున్న వాహనాల రద్దీని నియంత్రించడానికి సరికొత్త ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రతిపాదించింది. పబ్లిక్ గార్డెన్ నుంచి అసెంబ్లీ వెనుక వైపుగా లక్డీకాపూల్ వరకు దాదాపు 1.5 కిలోమీటర్ల పొడవున ఆంగ్ల అక్షరం "(వై) ఆకారంలో నిర్మించ తలపెట్టిన ఈ వంతెనకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ప్రణాళికలు, డిజైన్లను సిద్ధం చేసింది.సాధారణంగా నగరంలో ఫ్లైఓవర్ల నిర్మాణాల సమయంలో ప్రైవేటు ఆస్తుల సేకరణ పెద్ద సవాలుగా మారుతోంది. భూసేకరణ కారణంగా కోర్టు కేసులు, పరిహారం వివాదాలు తలెత్తి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి ఆలస్యం అవుతున్నాయి. ఈ చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. ఈ ప్రతిపాదిత వంతెనను గరిష్ఠంగా ప్రభుత్వ భూముల్లోనే నిర్మించేలా అధికారులు చాకచక్యంగా ప్లాన్ చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో హెచ్ఎండీఏ ఇప్పటికే సమగ్ర సర్వేను పూర్తి చేసింది. దాదాపు 99 శాతం వరకు ప్రభుత్వ ఆస్తులను కేటాయించింది. ముఖ్యంగా ప్రైవేటు ఆస్తుల అవసరం ఎక్కువగా లేకుండా, ఎక్కడా వివాదాలకు తావులేకుండా ఈ ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను రూపొందించింది.ఈ ప్రతిపాదిత ఫ్లైఓవర్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ముందు భాగం నుంచి ప్రారంభం అవుతుంది. అక్కడ నుంచి పబ్లిక్ గార్డెన్ మీదుగా, అసెంబ్లీ వెనుక వైపు నుంచి రైల్వే లైన్ వెంబడి ముందుకు సాగుతుంది. లక్డీకాపూల్ వద్దకు చేరుకోగానే ఈ వంతెన రైల్వే లైన్ మీదుగా ప్రయాణించి లక్డీకాపూల్ జంక్షన్‌ను దాటుతుంది. ఇక్కడే అసలు ఇంజినీరింగ్ అద్భుతం జరగనుంది. జంక్షన్ దాటిన తర్వాత ఈ ఫ్లైఓవర్ రెండుగా చీలిపోతుంది. అంటే 'వై' షేప్‌గా మారుతుంది. ఇందులో ఒక మార్గం నేరుగా మాసబ్ ట్యాంక్ వైపు వెళ్లే రహదారికి, మరో మార్గం ఖైరతాబాద్ వైపు వెళ్లే రహదారికి అనుసంధానం అవుతుంది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్ కంటే ముందే లక్డీకాపూల్ ప్రధాన రహదారిపై ఈ వంతెన ల్యాండ్ అయ్యేలా డిజైన్ చేశారు.హైదరాబాద్-విజయవాడ రహదారికి అనుసంధానంగా ఉండే ఈ కోర్ సిటీ రూట్‌లో భారీ వాహనాల రాకపోకల వల్ల రాత్రి వేళల్లోనూ తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో విధించే ఆంక్షల వల్ల వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ కొత్త వంతెన అందుబాటులోకి వస్తే నాంపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలు ఖైరతాబాద్ లేదా మాసబ్ ట్యాంక్ వైపు సిగ్నల్ ఫ్రీగా వెళ్లవచ్చు. అయితే, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా దీనిని పూర్తిగా 'వన్-వే'గా మార్చనున్నారు. నాంపల్లి నుంచి వెళ్లే వాహనాలకు మాత్రమే దీనిపై అనుమతి ఉంటుంది. ఖైరతాబాద్, మాసబ్‌ట్యాంక్ నుంచి వచ్చే వాహనాలను దీనిపైకి అనుమతించరు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

# తుమ్మల ఫోన్ కాల్స్, లొకేషన్ డేటా వివరాలు సేకరించిన సిట్

(మొదటి పేజీ తరువాయి)

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సిట్ విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపడుతోంది. ప్రాథమిక విచారణలో అప్పట్లో ఖమ్మం రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావు కూడా ట్యాపింగ్‌కు గురైన వారిలో ఒకరని గుర్తించినట్లు సమాచారం. కొందరు ఇంటెలిజెన్స్ అధికారులు ఆయన ఫోన్‌ను అక్రమంగా ట్యాప్ చేయడంతో పాటు, ఆయన కదలికలను ట్రాక్ చేసి వ్యక్తిగత సంభాషణలను పర్యవేక్షించినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది.మంత్రి నివాసంలో జరిగిన విచారణ సందర్భంగా ఆయన ఫోన్ కాల్స్, లొకేషన్ డేటా, వ్యక్తిగత కమ్యూనికేషన్లపై జరిగిన నిఘాకు సంబంధించి సిట్ అధికారులు పలు వివరాలు సేకరించారు. బాధితుడిగా తుమ్మల ఇచ్చిన వాంగ్మూలం కేసు దర్యాప్తులో కీలక ఆధారంగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.ఇప్పటికే ఈ కేసులో గత ప్రభుత్వానికి చెందిన పలువురు సీనియర్ అధికారులు న్యాయపరమైన కస్టడీలో ఉన్నారు. తాజాగా మంత్రి తుమ్మల వాంగ్మూలం నమోదు కావడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సిట్ దర్యాప్తు వేగవంతం కావడంతో రానున్న రోజుల్లో మరికొంతమంది రాజకీయ నాయకులు, అధికారులకు నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.



# నూతన సైన్యాధిపతిగా ధీరజ్ సేథ్

దిల్లీ: భారత తదుపరి సైన్యాధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని రక్షణశాఖ శనివారం ప్రకటించింది. ఆయన ఆర్మీకి వైస్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు ధీరజ్ సేథ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందిన సేథ్.. 1986లో సైన్యంలో చేరారు. తొలుత ఆర్మర్డ్ కోర్‌లో బాధ్యతలు చేపట్టారు. నాలుగు దశాబ్దాల కెరీర్‌లో సైన్యానికి ఆయన భిన్న రంగాల్లో విశిష్ట సేవలందించారు. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరాడిన ఒక దళానికి నేతృత్వం వహించారు. సైన్యంలో అన్ని స్థాయిల్లోనూ నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు. లెఫ్టినెంట్ జనరల్‌గా ఆయన భారత సైన్యంలోని ప్రధాన దాడి దళాల్లో ఒకటైన సుదర్శన్ చక్ర కోర్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఆర్మీ కమాండర్‌గా పదోన్నతి పొందిన తర్వాత ఆయన సౌత్ వెస్ట్రన్ కమాండ్, సదరన్ కమాండ్‌లకు నాయకత్వం వహించారు.

# స్పీడ్, బ్రాండ్ సీబీఎన్

**విశాఖపట్టణం, జూన్ 13:** వికసిత్ భారత్ నిర్మాణం అనే బృహత్ లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని, నైపుణ్యం కలిగిన మానవ వనరులను సృష్టించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సుసంపన్న భవిష్యత్తు కోసం మానవ వనరులపై పెట్టుబడి పెట్టడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో జరిగిన 'డీజీ 100ఎక్స్ ఏపీ' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్య, ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మేధావుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని, అందరి లక్ష్యం ఒక్కటేనని.. అదే బలమైన భారతదేశ నిర్మాణమని పేర్కొన్నారు.ప్రపంచం అత్యంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధ (ఏఐ) వంటి సాంకేతికతలు పరిశ్రమలను, ఉద్యోగాలను పునర్నిర్వచిస్తున్నాయని లోకేశ్ అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా అసలైన బలం భూమి, సహజ వనరులు కావని, ప్రతిభ కలిగిన మానవ వనరులేనని నొక్కిచెప్పారు. దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ దేశానికి అత్యుత్తమ ప్రతిభను అందించిందని, చంద్రబాబు గత పదవీకాలాల్లో చేపట్టిన సంస్కరణల ఫలితంగానే నేడు సిలికాన్ వ్యాలీ నుంచి సింగపూర్ వరకు తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. మన గొప్ప ఎగుమతి మన ప్రజలేనని, వారిపై పెట్టుబడి పెట్టడం మనందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. విద్య అంటే కేవలం డిగ్రీ సర్టిఫికేట్ ఇవ్వడం కాదని, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియలో ప్రభుత్వం భాగస్వామి కావాలని అన్నారు. అందుకోసం రెండు వారాల్లో "నైపుణ్యం పోర్టల్" ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిన్నటి ఉద్యోగాల కోసం కాకుండా, ఏఐ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ వంటి భవిష్యత్ రంగాల కోసం విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని వివరించారు.ముఖ్యమంత్రి శాఖల కేటాయింపు సమయంలో తాను అడిగి మరీ విద్యాశాఖను తీసుకున్నానని లోకేశ్ ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. చాలామంది వద్దని వారించినా, తదుపరి తరం నాయకులను ప్రేరేపించే అవకాశం విద్య ద్వారానే లభిస్తుందనే బలమైన నమ్మకంతో ఈ బాధ్యతను స్వీకరించానని తెలిపారు. పిల్లలను నేను హృదయపూర్వకంగా ప్రేమిస్తాను... వారు చూపే ప్రేమ, ఆప్యాయత, నిజాయతీ నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి... అందుకే విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించానని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించడంలో తమ ప్రభుత్వం ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తోందని లోకేశ్ అన్నారు. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" తమ ప్రత్యేకతలని అభివర్ణించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమవుతోందన్నారు. దీని ఫలితంగానే గూగుల్ సంస్థ భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీలో పెట్టబోతోందని అన్నారు.ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్ట్‌ను కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా సాధించామని, ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ కోసం 36 రోజుల్లోనే 600 ఎకరాలు అప్పగించామని ఉదాహరణలతో వివరించారు. "ఒక్కసారి మాతో చేతులు కలిపితే అది మీ ప్రాజెక్ట్ కాదు, మా ప్రాజెక్ట్" అని ఆయన భరోసా ఇచ్చారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.రాష్ట్ర యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు లోకేశ్ ప్రకటించారు. ఫిషరీస్, ఆక్వా, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఫార్మా, ఏరోస్పేస్, డేటా సెంటర్స్ వంటి రంగాల్లో ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలను ఆయన హృదయపూర్వకంగా ఆహ్వానించారు. విద్యార్థులు ఓటమికి కుంగిపోవద్దని, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఓడిపోయినా పట్టుదలతో పనిచేసి చారిత్రక మెజార్టీతో గెలిచానని గుర్తుచేశారు. తమది పారదర్శక ప్రభుత్వమని, సూచనలు, సలహాలను స్వీకరించడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని లోకేశ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీజీ సంస్థ సీఈవో హేమంత్ సహల్, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డా.సంగీత రెడ్డి, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
ఆదివారం 14 జూన్ 2026



## కూకట్‌పల్లి జోన్‌లో సామాజిక భాగస్వామ్యంతో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలన

కూకట్‌పల్లి: జూన్ 13(వాయిస్ టుడే) సైబరాబాద్ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి జోన్ పరిధిలో గుర్తించిన పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు (జీవీపీలు) ప్రజల భాగస్వామ్యం, సమన్వయం మరియు పారిశుద్ధ్య సిబ్బంది కృషితో విజయవంతంగా నిర్మూలించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది, రామ్‌కీ సంస్థ ప్రతినిధులు చురుకుగా పాల్గొని వివిధ ప్రాంతాల్లో ఉన్న గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను పూర్తిగా శుభ్రపరిచారు. అనంతరం ఆ ప్రదేశాలను పూల మొక్కలు, రంగవల్లులతో అలంకరించి పరిశుభ్రమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలనపై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రతను కాపాడేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూకట్‌పల్లి డీసీ ఆంజనేయులు మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాల నిర్మాణంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా, పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. సమాజం, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక సంస్థల సమిష్టి కృషితోనే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగర నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.



## మూసాపేట్ డివిజన్‌లో యాదవ బస్తీ, జనతా నగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి వినతి

కూకట్ పల్లి : జూన్ 13(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని యాదవ బస్తీ, జనతా నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను పరిష్కరించేందుకు నూతన సీసీ (సీసీ) రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ మూసాపేట్ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ, యాదవ బస్తీ, జనతా నగర్ ప్రాంతాల్లోని పలు రహదారులు శిథిలావస్థకు చేరుకున్నాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దెబ్బతిన్న రోడ్ల కారణంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, స్థానిక ప్రజలు నిత్యం రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ప్రజల సౌకర్యార్థం ఆయా ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం అత్యవసరమని, దీనివల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు కాలనీల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆయన అన్నారు. స్థానిక ప్రజల తరఫున ఈ సమస్యను జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల మౌలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని మహేందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొని వినతిపత్రం సమర్పణ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.



## పాత బావిని పునరుద్ధరించండి : వై విక్రమ్

ఖమ్మం , జూన్ 13 (వాయిస్ టుడే )బీ ఒకప్పుడు ఖమ్మం నగరంలోని పాత ఎన్ఎస్పి క్వార్టర్స్ లోని వేయి కుటుంబాలకు సమృద్ధిగా త్రాగు నీరు సౌకర్యం అందించిన బావిని వెంటనే పునరుద్ధరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని పార్టీ కి డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. శనివారం నూతన బస్టాండ్ వెనుక గల పాత బావి ను సిపిఎం పార్టీ నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాల పాటు పాత చీప్రా క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న వేలాది కుటుంబాలకు ఈ బావి ద్వారా త్రాగు నీరు సౌకర్యం కల్పించారు అని తెలిపారు. వేసవికాలం లో కూడా ఈ బావి లో నీళ్లు సమృద్ధిగా వుండటం ఫలితంగా వేసవి కాలం ఆనాడు నీటి ఎద్దడి రాకుండా ఈ బావి ప్రజలను ఆదుకుంటుంది అని తెలిపారు తెలిపారు. క్వార్టర్స్ ను పూర్తిగా తొలగించడంతో అధికారులు నిర్లక్ష్యం ఫలితంగా ఈ బావి పూర్తిగా శిధిలావస్థలో వుంది అని తెలిపారు. బావి పక్కనే ఉన్న రూమ్ కూడ అసాంఘిక శక్తులకు అడ్డగా మారింది అని ఆరోపించారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి బావి పునరుద్ధరణ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బావి పక్కనే నూతన శివాలయం వుండటం వల్ల భక్తులకు ఈ బావి నీళ్లు ఉపయోగపడతాయి అని తెలిపారు. చుట్టూ పక్కల వున్న వందలాది కుటుంబాలకు అందుబాటులో ఈ బావి నీళ్లు ను తీసుకుని రావాలని కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు భద్రం, ఫకీరు సాహిబ్, జెల్లా ఉపేంద్రర్, మల్లికార్జున్ రెడ్డి, చిన్న హుసేన్, షఫీ పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠను పెంచిన మోదీ నాయకత్వం

**-- 12 ఏళ్ల పాలనలో అభివృద్ధి, సుపరిపాలనకు కొత్త దిశ**

**-- కిషోర్ కుమార్ పోలాకి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి**



కూకట్‌పల్లి : జూన్ 13(వాయిస్ టుడే) ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా భారతదేశం అభివృద్ధి, సుపరిపాలన, సంక్షేమం మరియు సంస్కరణల దిశగా వేగంగా ముందుకు సాగుతోందని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ పోలాకి అన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, "సేవ, సుపరిపాలన, సంక్షేమం మరియు సంస్కరణలు" అనే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి వర్గం ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయత్న్" అనే నినాదాన్ని ఆచరణలో పెట్టిన మోదీ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గత 12 ఏళ్లలో దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, జాతీయ భద్రత రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, డిజిటల్ సేవల విస్తరణతో దేశం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచడంలో ప్రధాని మోదీ కీలక పాత్ర పోషించారని కిషోర్ కుమార్ పోలాకి తెలిపారు. ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేస్తూ, భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా నిలబెట్టారని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడం మోదీ ప్రభుత్వ దూరదృష్టి, సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని అన్నారు. డిజిటల్ ఇండియా, యూపీఐ, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తూ, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి, సంక్షేమం, జాతీయ గౌరవాన్ని మరింత పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## సుపరిపాలనకు 12 వసంతాలు. ఖమ్మం అభివృద్ధికి కేంద్రమే అండ!

**ప్రపంచ పటంలో దేశాన్ని శిఖరాగ్రాన నిలిపిన ప్రధాని మోదీ.**

**మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు.**



ఖమ్మం ,జూన్ 13(వాయిస్ టుడే ): గడచిన 12 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లుతోందని, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అత్యంత గౌరవప్రదమైన శిఖరాగ్ర స్థాయికి చేరుకుందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ఉద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, ఖమ్మం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను పారదర్శకంగా మంజూరు చేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సంక్షేమం మరియు మౌలిక వసతుల కల్పనలో కేంద్రం అందిస్తున్న సహకారాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రతిపక్షాలకు దీటైన సమాధానం ఇచ్చారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో జరుగుతున్న ప్రగతిని ఈ సందర్భంగా కళ్లకు కట్టినట్లు వివరించారు.

మహిళలు, బడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు, రైతే రాజు లక్ష్యంగా వ్యవసాయం, ఉద్యానవనాలకు మహర్దశలి కల్పించారు. ఆరోగ్యం, విద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు చేశారు.పట్టణ ప్రగతి, గృహ నిర్మాణం, ఉపాధి కల్పనలో దేశవ్యాప్తంగా ప్రగతి సాధించాలని, జాతీయ రహదారులు, రైల్వే నెట్‌వర్క్ తో కనెక్టివిటీలో ప్రగతి సాధించారని, సబకే సాత్... సబకా వికాస్ మూల మంత్రంగా మోదీ 12 ఏళ్ల సూపర్ పాలన అందించారని సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్ , గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి వీరభద్రం, రవి రాథోడ్ , బండారి నరేష్ కిసాన్ మోర్చా రవి గౌడ్, బోయినపల్లి సురేష్, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక ట్రాక్టర్లపై పోలీసుల ఉక్కుపాదం

**విలాసాగర్ గ్రామంలో మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత**

**సిబ్బందిని అభినందించిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**



జమ్మికుంట జూన్ 13 (వాయిస్ టుడే): జమ్మికుంట మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాదారులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శనివారం జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. విలాసాగర్ పరిసర ప్రాంతాల నుండి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి గ్రామంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇసుక లోడుతో వెళ్తున్న మూడు ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. వాటికి సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మూడు వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని, స్వయంగా ట్రాక్టర్లను నడుపుకుంటూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు వాహనాలను సీజ్ చేసి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో ప్రభుత్వ సహజ వనరులను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక, ఇతర మైనింగ్ రవాణాకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వాహనాలను సీజ్ చేస్తామని సిఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.

# తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుంది

## చంద్రగిరి వెంకటేశ్వర్లు



ఖమ్మం ,జూన్ 13 (వాయిస్ టుడే )బీ తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుందని, అటువంటి తెలుగును మరింత అర్థవంతంగా సులభతరంగా చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు తన వంతు పాత్రగా తెలుగును సరళతరం చేసేందుకు "లిపి" ని కనుగొన్నట్లు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం ఎంపిపిఎస్ బస్వాపురం కు చెందిన ఉపాధ్యాయుడు చంద్రగిరి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇసుక దిబ్బలపైన, తాళపత్ర గ్రంథములపై, శిల్పాలపైన చెక్కిన ప్రతి సందర్భంలోనూ మన పూర్వీకులు "లిపి" సరళతకు చోటు కల్పిస్తూ వచ్చారు. అలా రేపటి డిజిటల్ యుగపు అవసరాలకు అనుగుణంగా అక్షరాలను సంస్కరిస్తే అనే ఆలోచనతో తెలుగు భాషను తరళతరం చేయడం ద్వారా ఇప్పటి తరం తెలుగును నేర్చుకునేలా చేస్తే తెలుగు వెలుగు ఎప్పటికీ బ్రతికి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి దశలో ఉన్న వారు తెలుగును నేర్చుకోవడంలో ఎన్ని ఇబ్బందులు పడుచున్నారో మనం గమనిస్తున్నామని, ఇంగ్లీషు భాషను నేర్చుకున్నంత త్వరగా తెలుగును నేర్చుకోవడంలో విఫలం చెందుతున్నారని, దీనికి అతి పెద్ద కారణం ఒత్తులు. ఒత్తులకు ఎటువంటి ప్రాధాన్యత లేకున్నా, ఆ ఒత్తులను గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దశలో ఒత్తులను ఉపాక్షర సహిత, హంసగీత ఆధారంగా సంస్కరిస్తే మన తెలుగు మరింత వికసిస్తుందని, శ్రీశ్రీ స్ఫూర్తిగా ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్ పెట్టుకోవడం మాని, దాన్ని సంస్కరించినట్లయితే తన నిశ్చిత అభిప్రాయంగా ఆయన ప్రపంచ తెలుగు మహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని "అనంతం" (1975 సం॥లో) అనే పుస్తకంలో 196వ పేజీలో ఉటంకించారని గుర్తు చేశారు. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవలసింది తెలుగు లిపిని సంస్కరిస్తే కలకాలం తెలుగును భావతరాల వారు సైతం ఆస్వాదిస్తారని, ప్రస్తుతం ఎవ్వరూ తెలుగంకెలను రాసే పరిస్థితిలో లేరాని ,వాటి జాడ దాదాపుగా కనుమరుగై పోయింది. ఈ దుస్థితి తెలుగు లిపికి రాకుండా ఉండాలన్నదే మన అభిప్రాయం అన్నారు.

ఒత్తులను ఎలా సంస్కరించవచ్చు అనే దానిపై వివిధ కోణాల్లో తెలుగు లిపిపై దాదాపు 11 సంవత్సరాలుగా కృషి చేసి కొన్ని సవరణలను ప్రతిపాదించడం జరిగింది. దీనిపై ఉస్మానియా యూనివర్సిటీ, రవీంద్రభారతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలలో జరిగిన పలు చర్చా కార్యక్రమాలలో పాల్గొని చర్చించడం జరిగింది. దీనికి పలువురు విద్యావేత్తలు, భాషాపండితులు, మేధావులు నన్ను ప్రశంసించడం జరిగింది. కానీ తెలుగు లిపి సంస్కరణకు మరింత ప్రచారం కల్పించాలని, భావితరాలు తెలుగు లిపికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానని తెలిపారు. తెలుగు ను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక







# హుజూరాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా: వొడితల ప్రణవ్

- హరీష్‌రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ప్రణవ్..

- ప్రభుత్వం అధికారంలో ఉండి ఎమ్మెల్సీ,విప్‌గా ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డి ఏం చేయలే.

- కౌశిక్ రెడ్డి రాజీనామా చేసిరా అప్పుడు తెలుస్తుంది నీ సత్తా ఏంటో మా సత్తా ఏంటో...

- ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రొసీడింగ్స్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదు.

- అభివృద్ధి ఓర్వలేక కాంగ్రెస్ పై నిందలు.

- సర్ పై హుజూరాబాద్‌లో బీఎల్‌ఏలకు ప్రత్యేక అవగాహన సదస్సు..

హుజూరాబాద్ జూన్ 13 (వాయిస్ టుడే): బై ఎలక్షన్ తర్వాత హుజూరాబాద్ అభివృద్ధికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని,ఇక్కడున్న కౌశిక్ రెడ్డి పిచ్చి లేసినట్టు ప్రవర్తిస్తునాడే తప్ప అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజూరాబాద్ పట్టణంలో ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం,సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్ పై జాగ్రత్తగా ఉండాలని, ఓటరు నమోదు జాబితా తొలగించే,జతచేర్చే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అని, దానికి ఉదాహరణ హుజూరాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరిందని,సర్పంచుల స్థానంలో మొదటి స్థానం,ఎంపీలో,ఎమ్మెల్సీ లో ముందు స్థానంలో ఉన్నామని ఇకపై హుజూరాబాద్ లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని,వడ్ల,మక్కల కొనుగోలుపై అబద్ధాలు చెప్పారని జమ్మికుంట మార్కెట్ లో సుమారు లక్ష క్వింటాళ్ల పై చిలుకు మక్కలు కొనుగోలు చేశామని,చివరి గింజ వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేశామని ఇది మా ప్రభుత్వ పనితీరు అని అన్నారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో,ఎన్ని నిధులు తీసుకొచ్చావో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. కనీసం ఉప ఎన్నికల్లో ఇచ్చిన పనులు,ప్రొసీడింగ్స్ కూడా పూర్తి చేయలేదని ఉప ఎన్నిక తర్వాత 2న్నర సంవత్సరాల్లో వారి ప్రభుత్వమే ఉంది అయిన వారు ఇక్కడ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించలేదని,ఎమ్మెల్సీగా,విప్ గా,ఎమ్మెల్యేగా హుజూరాబాద్ అభివృద్ధికి తట్టెడు మట్టి కౌశిక్ రెడ్డి తీయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులను ఆదుకున్నామని 10 సంవత్సరంలో చేసిన రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే సంవత్సరంలో చేశామని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం,నిధులు మాయం,అప్పుల కుప్పగా చేశారని 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం,అభివృద్ధి కాంక్షించినదని అన్నారు. ఉనికి కాపాడుకోవడం కోసమే మాట్లాడుతున్నారు తప్ప ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కి లేదని అన్నారు.రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడుకున్నారని గత ప్రభుత్వం 2 ఏళ్లు అధికారంలో ఉన్నా ఎందుకు పూర్తి స్థాయిలో దళిత బంధు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డినీ ప్రజలు తిరస్కరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి,కౌన్సిలర్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,దేవాలయ చైర్మెన్ లు,అన్ని మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,మహిళా అధ్యకురాల్లు, జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, మైనారిటీ నాయకులు,సేవాదళ్, బ్లాక్ కాంగ్రెస్,అనుబంధ సంఘాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా ఇంచార్జీలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదు?**

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదని ప్రశ్నించారు ప్రణవ్. కనీసం ఉప ఎన్నికల సమయంలో స్వయంగా హరీష్ రావు ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి మళ్ళాయనీ,ఆనాడు పదేళ్లు ఉండి చేయలేదు ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని హరీష్ రావుకు సూచించారు. కౌశిక్ రెడ్డి మాయలో పడి హరీష్ రావు కూడా అబద్ధాలు మాట్లాడారని,హుజూరాబాద్ ప్రజలు చైతన్యవంతులనీ అన్ని గమనిస్తున్నారని అన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం

### ఆసరా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాల నిర్వహణ



కరీంనగర్,జూన్ 13(వాయిస్ టుడే): జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాలను ఈనెల 14 మరియు 15వ తేదీలలో నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు.ఈనెల 14 వ తేదీన కిసాన్ నగర్ లోని శివాజీ నగర్ చౌరస్తా కరీంనగర్ డైరీ పార్లర్ ఎదురుగా రక్తదాన శిబిరం మరియు 15వ తేదీన మంకమ్మతోటలోని విద్మహి న్యూట్రిషన్ సెంటర్లో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు గోపి కృష్ణ తెలిపారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం చేయుటకు ఆసక్తిగల వారు 85209 62230, 84999 77060 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## మండలంలో మనబడి మన బాధ్యత కార్యక్రమంలో శ్రమదానం



గంగాధర,జూన్ 13(వాయిస్ టుడే): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన “మనబడి మన బాధ్యత” కార్యక్రమంలో భాగంగామండలంలోని కురిక్యాల, గంగాధర, బూరుగుపల్లి,ఘర్షకుర్తి,కొండాయపల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు,తరగతి గదులను శుభ్రపరిచారు. కురిక్యాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు 20 వేల సైకిళ్లను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు.ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి సన్నాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన,విద్యా ప్రమాణాల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తోందని,సర్వ శిక్షా అభియాన్,పీఎం శ్రీ పథకం ద్వారా కరీంనగర్ పార్లమెంట్ లోనీ ప్రభుత్వ పాఠశాలలో మౌలికసదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల ప్రశాంత్,అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దూలం కళ్యాణ్,దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్,మాజీ మండల అధ్యక్షుడు కోల అశోక్,జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీపతి చంద్రశేఖర్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్ నారాయణ,ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండారపు మధు,జిల్లా కౌన్సిల్ సభ్యుడు సాదాల భాస్కర్,మండల ప్రధానకా ర్యదర్శులు రేండ్ల శ్రీనివాస్,తాళ్ల రాజశేఖర్, మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి,జిల్లా చేనేత సెల్ నాయకుడు రాజేంద్రప్రసాద్,జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ ఆకుల మనోహర్,దాసరి అంజనేయులు,వోడ్నాల రాజు,చిందం అంజనేయులు పాల్గొన్నారు.



## ఇసుక రీచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్,జూన్ 13(వాయిస్ టుడే):మండలంలోని రేణిగుంట గ్రామంలో గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇసుక రీచ్ ద్వారా స్థానిక యువతకు, గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.రీచ్ నిర్వహించడం వల్ల గ్రామానికే కాకుండా రాష్ట్రానికి కూడా ఆదాయం సమకూరుతుందన్నారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.గ్రామాభివృద్ధి,ప్రజల జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇసుక ట్రాక్టర్లు నడుపుకొని జీవనం సాగించే వారికి ఇదొక మంచి అవకాశమని,తాగి ట్రాక్టర్లు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని ఆయన సూచించారు.మితిమీరిన వేగంతో ట్రాక్టర్ నడపకూడదని,అతివేగమే ప్రమాదాలకు హేతువు అని ఆయన గుర్తు చేశారు.ఇసుక ట్రాక్టర్లను పోలీసులు ఆపినప్పుడు వాటికి సంబంధించిన పత్రాలను చూపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్,ఎస్ఐ అన్వర్,సర్పంచ్ ఆంజనేయులు,ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి,గనుల శాఖ ఆర్ఐ, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్,మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు రాములు యాదవ్, ఎల్క రాజు,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్,తమ్మినవేని రమేష్,కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణారావుతో కలిసి ప్రారంభించిన నిర్మల్ డిసిసి,ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్13: నిర్మల్ జిల్లా: నిర్మల్ పట్టణ కేంద్రంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కూచాడి సత్తెమ్మ ప్రకాష్ రావు కంటి పరీక్ష కేంద్రాన్ని లిజిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ప్రారంభించిన నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లి.జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు లికాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావ్‌లి గారు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.ముందుగా పి.నర్సారెడ్డి విగ్రహానికి ఘన నివాళి అర్పించిన నాయకులు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల చారి,విఠల్ రెడ్డి ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీహరి రావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛ పాఠశాల



తిమ్మాపూర్,జూన్ 13(వాయిస్ టుడే):ప్రధాని మోదీ 12 సంవత్సరాల పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల ఆవరణలను,తరగతి గదులను బీజేపీ నాయకులు,కార్యకర్తలు స్వయంగా శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించి విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించారు.ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాం ఇన్చార్జి రంగు భాస్కరాచారి,మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదియాలనే సంకల్పంతో స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాంకు శ్రీకారం చుట్టారని తెలిపారు.మండల వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు “స్వచ్ఛ పాఠశాల” కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు,విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగిందన్నారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## పెండింగ్‌లో పెన్షన్లు తక్షణమే మంజూరు చేయండి

### ఉపముఖ్యమంత్రిని కోరిన వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్,జూన్ 13(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధాప్య,వికలాంగ, ఒంటరి మహిళ,వితంతు పెన్షన్ల కోసం వేలాది మంది అభాగ్యుల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించి విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కోరారు.అర్హులైన అభ్యర్థులకు పెన్షన్ అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జీవనోపాధి లేక,వైద్య ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్నారని కావున చొరవ తీసుకొని కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో దరఖాస్తులను పరిశీలించి,అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయించి,వారిని ఆదుకోవాలని కోరారు.



## దుబాయ్ ప్రమాద బాధితుల మృతదేహాలను స్వస్థలాలకు త్వరగా పంపించాలి

**ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం**

**దుబాయ్‌లోని ‘బుర్జీల్’ ఆసుపత్రి ప్రతినిధులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి**

కరీంనగర్,జూన్ 13(వాయిస్ టుడే): ఇటీవల దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వలస జీవుల మృతదేహాలను త్వరితగతిన స్వస్థలాలకు పంపించాలని చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం దుబాయ్‌లోని ప్రముఖ ‘బుర్జీల్’ ఆసుపత్రి ప్రతినిధులను కోరారు.దుబాయ్ పర్యటనలో భాగంగా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే,మృతదేహాలను పరిశీలించారు.ఈ సందర్భంగా బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్ డా. షంషీర్ వయలిల్ మానవతా దృక్పథంతో ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురి కుటుంబాలకు,గాయపడిన 9 మంది క్షతగాత్రులకు భారీ ఆర్థిక సాయం ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.డా.షంషీర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కంపెనీ ప్రతినిధులైన విజయ్‌కుమార్,అహ్మద్ బిన్ సులేమాన్, ఉన్నికృట్టిద్,డా.పంకజ్ కుమార్ భట్‌లను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.బుర్జీల్ ప్రతినిధులను హైదరాబాద్‌కు ఆహ్వానించిన ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు సాయం చెక్కులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు సత్యంగౌడ్, తెలంగాణ సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్ రావు,షామ్యూల్, సలావుద్దీన్,ఎస్‌వి రెడ్డి,మహిపాల్ యాదవ్,సత్యనారాయణపాల్గొన్నారు.




## ప్రధాన రహదారిపై నీళ్లు నిలుస్తున్నా పట్టించుకోకపోతే ఎలా?

**బావుపేట రోడ్డు మరమ్మత్తు చేసి శాశ్వత పరిష్కారం చూపండి**

**జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్,జూన్ 13(వాయిస్ టుడే): మండలంలోని వేములవాడ ప్రధాన రహదారిపై బావుపేట వద్ద చిన్నపాటి వర్షం వస్తే రోడ్డుపై నీళ్లు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు.కరీంనగర్ నుండి సిరిసిల్ల వెళుతుండగా బావుపేట వద్ద రోడ్డుపై నీళ్లు నిలిచి సిరిసిల్ల నుండి కరీంనగర్ వరకు రాకపోకలకు, వాహనదారులకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ గమనించారు. స్వయంగా వాహనం దిగి నీళ్లు నిలిచిన చోటకు వచ్చి స్థానికులతో మాట్లాడారు.గతంలోనూ ఇలాంటి పరిస్థితిని చూశానని,ఆనాడు అధికారులకు చెప్పినా తగిన చర్యలు తీసుకోకపోవడంపట్ల మంత్రి అసంత్రుప్తి వ్యక్తం చేశారు.వర్షాకాలం మొదలు కావడంతో నిరంతరం ఈ సమస్య ఏర్పడుతుందని,స్కూళ్లు స్టార్ట్ అయితే ఆటోలు,బైక్ లకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతుందని స్థానికులు చెప్పడంతో వెంటనే బండి సంజయ్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేశారు.తక్షణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తాత్కాలికంగా నీళ్లు నిలవకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే అధికారులను పంపించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద అధికారులు బావూపేట చేరుకుని రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లిస్తూ వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు ప్రారంభించారు.



## రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బిజెపి కార్పొరేటర్ల, నాయకుల శ్రమదానం

**బిజెపి కార్పొరేటర్లు,నాయకులను అభినందించిన బండి సంజయ్**

కరీంనగర్,జూన్ 13(వాయిస్ టుడే): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు నగరంలోని 49వ డివిజన్ రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో "మన బడి – మన స్వచ్ఛ పాఠశాల"కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు బిజెపి కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాఠశాలలోని తరగతి గదులను, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంతో పాటు పిచ్చిమొక్కలను తొలగించి పాఠశాల ఆవరణను శుబ్రం చేశారు.విద్యార్థులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా తమ స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని బిజెపి నేతలు ఈ సందర్భంగా అన్నారు.సిరిసిల్లలో స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాంకు వెళ్తున్న క్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అకస్మాత్తుగా రాంనగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.అక్కడ జరుగుతున్న స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని పరిశీలించి,పాఠశాల శ్రమదానంలో పాల్గొన్న బీజేపీ కార్పొరేటర్లు,కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్,కర్రే పద్మ అనిల్ రావు,బండ రమణ రెడ్డి,బోయినపల్లి ప్రవీణ్ రావు,గజ రమ శివరామ్, బీజేపీ నాయకులు ఉప్పరపెల్లి శ్రీనివాస్, గుండరపు సంపత్,నరోతం రెడ్డి,బ్రహ్మం,ప్రవీణ్,రామ్,సంజీవ్, సంపత్, సంతోష్, కనుకయ్య, అరుణ్, హరీష్,రాజేష్,రమేష్,రాజు,రోమన్ రాజు, వెంకటేష్, కుమార్,మ్యకల కుమార్,వంశీ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్పందన దివ్యంగు (వికలాంగు)ల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిని అభినందించిన ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లా నిర్మల్ లో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర పర్యటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణ రావు శనివారం నిర్మల్ జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కూచడి శ్రీహరి రావు గారి అమ్మ నాన్న కూచాడి సత్యమ్మ ప్రకాష్ రావు గార్ల స్మరక కంటి పరీక్ష కేంద్రం ప్రారంభోత్సవానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులైన శ్రీ జూపల్లి కృష్ణ రావు వచ్చిన సందర్బంగా నిర్మల్ జిల్లాకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వికలాంగులకు 38 స్కూటీలు మంజూరు చేసింది.కావున శనివారం నాడు స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ కి స్కూటీ మంజూరు అయినందుకు మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు అభినందనలు తెలిపినారు. మంత్రి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లలని చెప్పినారు.ఈ కార్యక్రమం లో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కూచడి శ్రీహరి రావు రాష్ట్ర యూవజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆల్మస్ ఖాన్,కాల్వ టెంపుల్ చైర్మన్ మహేందర్, సారంగాపూర్ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, సారంగాపూర్ మార్కెట్ డైరెక్టర్ కొత్త కాపు పోత రెడ్డి,జువ్వడి నరేందర్ రావు, సామ వికాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల సర్వే పూర్తి

**చిగురుమామిడిలో**
**విద్యా రంగానికి కొత్త ఊపిరి**

**రూ.30 కోట్లతో**
**కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు**



చిగురుమామిడి, జూన్ 13 (వాయిస్ ఆఫ్ ప్రజలు): చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసే ప్రక్రియ వేగవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ విద్యా సంస్కరణలో భాగంగా శనివారం సంబంధిత అధికారులు పాఠశాల ఆవరణతో పాటు తెలంగాణ క్రీడా ప్రాంగణానికి సంబంధించిన స్థలాలను క్షుణ్ణంగా సర్వే నిర్వహించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విస్తరణకు అనువైన స్థలాలను పరిశీలిస్తూ సమగ్ర నివేదిక రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి స్థల పరిశీలన నిర్వహించిన విషయం తెలిసిందే. మంత్రి సూచనల మేరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు అవసరమైన చర్యలను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

దాదాపు రూ.30 కోట్ల వ్యయంతో ఈ పాఠశాలను ఆధునికీకరించనున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని అందించే లక్ష్యంతో అత్యాధునిక విద్యా పరికరాలు, స్మార్ట్ తరగతి గదులు, అదనపు భవనాలు, సుసంపన్నమైన గ్రంథాలయం, అత్యాధునిక ప్రయోగశాలలు, స్విమ్మింగ్ పూల్, విశాలమైన క్రీడా మైదానాలు, వివిధ క్రీడా సామగ్రి, ప్రత్యేక నైపుణ్యం కలిగిన అధ్యాపకులు మరియు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురానున్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నగరాల్లోని కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఈ పాఠశాల నిదర్శనంగా నిలవనుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ద్వారా మండలంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు భవిష్యత్ పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు చిగురుమామిడి విద్యా రంగ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేస్తూ చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కల సాకారం దిశగా అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని, మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బెజ్జంకి అంజయ్య, పాఠశాల పీడీ సమ్మయ్య, సర్వేయర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ఘనంగా టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ

**పార్టీ ఆశయాలను ప్రతి గడపకు చేరవేయాలి : గుంజపడుగు హరిప్రసాద్, పూరెళ్ల శ్రావణ్ కుమార్ గౌడ్**




చిగురుమామిడి, జూన్ 13 (వాయిస్ ఆఫ్ ప్రజలు): తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆశయాలు, సంక్షేమ లక్ష్యాలు, ప్రజా సంకల్పాలను ప్రతి ఇంటి గడపకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి పూరెళ్ల శ్రావణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో పార్టీ జెండా పండుగలను పెద్ద ఎత్తున నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు పార్టీ నినాదాలతో మండల కేంద్రాలను మార్మోగించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా పార్టీ కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా అబ్జర్వర్ ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి రక్షణగా నిలవడంతో పాటు సంక్షేమ ఫలాలు అందరికీ చేరేలా పార్టీ కార్యాచరణ రూపొందించబడిందని పేర్కొన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా రూపొందించిన ఈ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి మద్దతు పొందేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం లక్ష్యాల సాధనలో టీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రూపొందించిన ప్రజా సంకల్పాలను గ్రామగ్రామాన ప్రచారం చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిట్టెల సతీష్, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహం, క్రమశిక్షణ, పార్టీ పట్ల అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ సాగింది. నాయకుల ప్రసంగాలు కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.

# మొక్కజొన్న పైసల జాడేది..?

**పంట అమ్మాం... కానీ**
**పైసలు మాత్రం జాడలేకుండా**
**పోయాయి.**

**నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో**
**జమ కాని చెల్లింపులు**

**-- చిగురుమామిడి రైతుల ఆవేదన**



చిగురుమామిడి, జూన్ 13 (వాయిస్ ఆఫ్ ప్రజలు): వ్యవసాయమే జీవనాధారంగా భావించి కష్టనష్టాలను భరిస్తూ పంటలు పండించిన రైతులు, పంట విక్రయించిన అనంతరం కూడా తమకు రావాల్సిన చెల్లింపుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. చిగురుమామిడి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంటను విక్రయించిన రైతులు నెలలు గడుస్తున్నా తమ బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులు జమ కాకపోవడంతో తీవ్ర అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఎంతో శ్రమతో పండించిన మొక్కజొన్నలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి, తూకం వేయించి అధికారికంగా అప్పగించారు. అయితే కొనుగోలు ప్రక్రియ పూర్తై చాలా కాలం గడిచినా చెల్లింపులు మాత్రం అందకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చడం, ఎరువులు, విత్తనాల ఖర్చులు చెల్లించడం, కుటుంబ అవసరాలు తీర్చడం వంటి అత్యవసర అవసరాలన్నీ ఈ చెల్లింపులపైనే ఆధారపడటంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.

చెల్లింపుల కోసం పలుమార్లు సంబంధిత అధికారులను, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను సంప్రదించినప్పటికీ స్పష్టమైన సమాధానం లభించడం లేదని రైతులు వాపోతున్నారు. ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరగాల్సి వస్తోందని, తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటను సకాలంలో అప్పగించిన రైతులకు చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని చెబుతున్నారు. మరోవైపు డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మాత్రం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు మాత్రమే తమ బాధ్యత ఉంటుందని, చెల్లింపుల అంశం తమ పరిధిలో లేదని చెబుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. దీంతో అసలు చెల్లింపుల జాప్యానికి కారణం ఏమిటనే విషయంలో రైతుల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికే సాగు సీజన్ ముగిసి కొత్త వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో చెల్లింపులు అందకపోవడం రైతులకు మరింత ఇబ్బందికరంగా మారింది. బ్యాంకుల రుణాలు, ప్రైవేట్ అప్పులు, కుటుంబ ఖర్చులు పెరిగిపోతుండగా చేతికి రావాల్సిన సొమ్ము నిలిచిపోవడం రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది. "పంట అమ్మాం... కానీ పైసలు మాత్రం జాడలేకుండా పోయాయి. మా చెమట చుక్కలకు తగిన విలువ ఎప్పుడు దక్కుతుంది?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుల ఆవేదనకు సంబంధిత అధికారులు ఎంత త్వరగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ యార్డ్ యంత్రాంగం, డీసీఎంఎస్ సిబ్బంది వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మొక్కజొన్న చెల్లింపులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం కల్పిస్తూ, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని, చెల్లింపుల ప్రక్రియలో ఉన్న జాప్యానికి గల కారణాలను బహిర్గతం చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

RNI No: TGTEL/25/A2649
VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
తెలుగు దినపత్రిక





# న్యూ ధర్మాజిపేట్‌లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చొరవతో బోర్‌వెల్ ఏర్పాటు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్13: నిర్మల్ జిల్లా న్యూ ధర్మాజిపేట్ గ్రామంలో తీవ్ర నీటి కొరత నెలకొనడంతో గ్రామ సర్పంచ్ సుమలత నరేష్ మరియు ఉప సర్పంచ్ దండుగుల యాదగిరి వార్డు సభ్యులు ఈ సమస్యను గౌరవ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు బోర్‌వెల్ వేయించే ఏర్పాట్లు చేశారు. బోర్‌వెల్ ఏర్పాటు కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవ అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న, ఏఎంసీ చైర్మన్ భూషణ్, ఆర్టీఏ సభ్యుడు మల్లేష్, రాహుల్ గాంధీ ఫాలోవర్స్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్, కడం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెంకాల శ్రీనివాస్, నాయకులు దుర్గం రాజేష్, ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కవి డా బి.వెంకట్‌కు పద్యగాన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్‌కు చెందిన సంస్కృత భాషా ప్రచార సమితి ఆదిలాబాదు, నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత డా బి వెంకట్ హైదరాబాదు రవీంద్రభారతిలో పద్యగాన సన్మానమును పొందారు. ఈ రోజు హైదరాబాదులోని రవీంద్రభారతి సమావేశమందిరములో తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ, తెలుగుభాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన "అక్కి నర్సింలు గౌడ్ రచించిన బాలరామాయణం పుస్తకావిష్కరణ సభ, పర్యావరణం కాలుష్య నివారణం అను కవిసమ్మేళనములో పాల్గొని" , తన స్వీయపద్యాలను గానం చేశారు.

ముఖ్య అతిథులు- లిఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, తెలంగాణభాషా చైతన్య సమితి అధ్యక్షులు బడేసాబ్, కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్మన్ రాధాకుసుమ ,పంచపదుల ప్రక్రియ రూపకర్త పాండురంగ విఠల్ చేతులమీదుగా పద్యగాన సన్మానమునులి స్వీకరించారు.రాష్ట్రస్థాయిలో 51 మంది కవయిత్రులు ,కవులు,పాల్గొనగా వెంకట్ నిర్మల్ క్షేత్రమునుండి రవీంద్రభారతిలో పద్యాలను వినిపించారు. ఈ సందర్భంగా డా కావేరి ఫౌండేషన్ చైర్మన్ డా అప్పాల చక్రధారి,తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ హన్మంతు,కవియాత్ర జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కారం శంకర్,నిర్మలభారతి సాహిత్య సాంస్కృతిక కళా సామాజిక సేవా క్షేత్రం అధ్యక్షులు తోడిశెట్టి పరమేశ్వర్,కవులు- డా దామెర రాములు,డా ఉప్పు కృష్ణంరాజు తదితరులు వెంకట్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు



# సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి, జూపల్లి కృష్ణారావు ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావ్ తో కలిసి పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రిమ్మ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని చెప్పారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం చిట్టచివరి లబ్ధిదారుడికి చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సమష్టిగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, సర్పంచ్ పెందుర్ జంగుబాయి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సాయిరాం 19 సంవత్సరాలు మనస్థాపానికి గురై ఒక యువకుడు బలస్మరణ నికి పాల్పడ్డాడు స్థానికుల ప్రకారం నరసాపూర్ జి మండలంలోని రాంపూర్ కు చెందిన సాయిరాం 19 సంవత్సరాలు అతని తల్లి ఫోన్ ఎక్కువగా చూస్తున్నాడని మందలించింది. దీంతో సాయిరాం శుక్రవారం ఉదయం పొలంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు/.

# నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రికి స్వాగతం పలికిన నిర్మల్ కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లాల్లో శనివారం జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా ఆయనకు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు ఆర్డిఓ దేవిదాస్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి తదితరులు అధికారులు కూడా మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదేవిధంగా వేణుగోపాల చారి శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఈనెల 17న బాసర విద్యార్థులకు కౌన్సిలింగ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13బీ నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూ కేటి బాసర మహబూబ్ నగర్ కళాశాలలో మిగిలిన సీట్లకు ఈనెల 17న రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు వీసి గోవర్ధన్ తెలిపారు. మొదటి విడతలో 1.691 గాను 1.363 మంది విద్యార్థులు హాజరయ్యారని.328 మంది విద్యార్థులు హాజరయ్యారు అన్నారు. మిగిలిన సీట్లు భర్తీకి రెండో విడత కౌన్సెలింగ్ తో పాటు సిహెచ్ సి విద్యార్థుల క్యాంప్ సైతం బాసర్లో నిర్వహిస్తున్నామన్నారు. ఎంపికైన వారిని వెబ్సైట్లో ఉంచుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో బాసర వేసి గోవర్ధన్ వారి సిబ్బంది పాల్గొన్నారు



# నిర్మల్ జిల్లా దళితులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లాలో దళితులకు ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత కల్పించి అర్హులకు అవకాశాలు ఇవ్వాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి కొంతం గణేష్ కోరారు. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి పత్రం అందజేశారు. జిల్లాల్లో దళిత వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు సామాజిక సేవలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి కొంత గణేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువ డాక్టర్‌ను సన్మానించిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని మేధాన్పూర్ గ్రామానికి చెందిన స్ డి షాదుల్ల తండ్రి పేరు అబ్దుల్ షా కుమారుడు ఎంబిబిఎస్ పూర్తిచేసి సర్జన్ గా పని చేస్తున్నరు. వారికి ఈరోజు ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి.విఠల్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట స్థానిక సర్పంచ్ పద్మ రాజన్న, ఏం సి చైర్మన్ ఆనందరావు పటేల్ ఉప సర్పంచ్ కళ్యాణ్ రామారావు, ఏం సి వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ అహ్మద్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ సర్పంచ్ మొరే చంద్రకాంత్ పటిల్, సీనియర్ నాయకులు వెంకట్ రావు పటిల్, సూర్యవంశీ సాయి, పవర్ తిరుపతి, బళ్లారి మాధవ్ రావు, ముస్కు లక్ష్మణ్, కరేగాం భీమన్న మరియు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్13: ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యం బారిన పడిన పేదలకు ప్రభుత్వం తరుపున చేయూతనివ్వడం జరుగుతుందని లిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌లి అన్నారు.శనివారం భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీ లో 135 మంది లబ్ధిదారులకు 28 లక్షల 29 వేల 600 రూపాయలను చెక్కుల రూపం లో అందించిన సందర్భంగా అయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలను అదుకోవడానికి తన క్యాంప్ కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ప్రత్యేక సిబ్బంది ని నియమించి త్వరితగతిన చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటి వరకు గతం లో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గం లో వేలాది మంది లబ్ధిదారులకు రెండున్నర సంవత్సరాల్లో కొట్లాది రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అయన ధన్యవాదములు తెలిపారు.. విద్య, వైద్యం సాగు నీరు అందించడమే ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నాని చెప్పారు. అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమలకు పెద్ద మొత్తం లో నిధులు తేవడం జరిగిందన్నారు..కార్యక్రమం లో సీనియర్ నాయకులు సర్పంచ్ లు, బిజెపి నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ గిరిజన సమాఖ్య మూడవ మహాసభలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లా 03 వ తెలంగాణ గిరిజన సమాఖ్య మహాసభలు పెంబి మండలం, నాగపురం లో తేదీ 13.6.2026 న కామ్రేడ్ భూమన్న గారి అధ్యక్షతన జరిగింది. ఈరోజు మహాసభలకు కామ్రేడ్ అంజయ్య నాయక్, రాష్ట ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథి గా హాజరైనారు. కామ్రేడ్ ఎస్ విలాస్ సి పి ఐ రాష్ట్ర సమితి సభ్యులు, ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి, కామ్రేడ్ భూక్యా రమేష్ సి పి ఐ జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ ఎస్ యన్ రెడ్డి, కామ్రేడ్ కోట్ల నారాయణ, కామ్రేడ్ అనసూర్య, ఉప సర్పంచ్, భీమేష్ మరియు గిరిజనులు వివిధ మండలాల నుండి హాజరైనారు కామ్రేడ్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ గిరిజన సంప్రదాయం కాపాడబడాలి, గిరిజనులకు పోదు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆశ, అంగన్వాడీ లను నియమించాలని, గిరిజనులకు కమ్యూనిటీ సెంటర్ లను నియమించాలని అన్నారు. ఈరోజు జరిగిన మహా సభ జిల్లా నూతన కార్య వర్గం ఎన్నుకున్నారు. జులై 05 వ తేదీన ఐ టి డి ఎ కార్యాలయం ముందు సమస్యల సాధాన కై ధర్నా నిర్వహించాలని తీర్మానం చేసారు

# ప్రైవేట్ బడి వద్దు.. ప్రభుత్వ బడి ముద్దు

## విద్యా సంవత్సరం ప్రారంభం వేళ కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి!

## ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ డిమాండ్




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 13: నిర్మల్ జిల్లా ముధోల్ రాబోయే జూన్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా "ప్రైవేట్ బడి వద్దు -- ప్రభుత్వ బడి ముద్దు నినాదంతో ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణను ప్రకటిస్తున్నాము.

ఈ సందర్భంగా ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ నిర్మల్ జిల్లా కార్యదర్శి గడిపాల పరమేష్ మాట్లాడుతూ.సెలవులు ముగిసి బడులు తెరుచుకుంటున్న తరుణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు, బుక్స్, యూనిఫారాల పేరుతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుకుంటున్నాయని మండిపడ్డారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేని స్కూళ్లు కూడా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యా చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత సీట్ల ఊసే ఎక్కడా కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి, పేదలకు నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పరమేష్ డిమాండ్ చేశారు.

### ఏ ఐ పి స్ యూ ముధోల్ నియోజకవర్గ కమిటీ ప్రధాన డిమాండ్లు:

ఫీజుల నియంత్రణ: ప్రైవేట్ పాఠశాలల్లో దోపిడీని అరికట్టేందుకు తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం: ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు మౌలిక సదుపాయాలు (లైబ్రరీ, ల్యాబ్స్, తాగునీరు, నాణ్యమైన భోజనం) యుద్ధప్రాతిపదికన కల్పించాలి. అక్రమ బ్రాంచీల మూసివేత: ఒకే పాఠశాల అనుమతితో నియోజకవర్గ వ్యాప్తంగా ఇష్టారాజ్యంగా నడుపుతున్న అక్రమ ప్రైవేట్ బ్రాంచీలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. 25% ఉచిత సీట్లు: ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ప్రకారం 25% సీట్లు ఉచితంగా దక్కేలా పర్యవేక్షించాలి. నూతన విద్యా సంవత్సరం మొదటి రోజు (జూన్ 15) నుంచే ముధోల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అలాగే ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ల పేరుతో దోపిడీకి గురైనా విద్యార్థులు, తల్లిదండ్రులు నేరుగా ఎ ఐ పి స్ యూ నాయకులను సంప్రదించవచ్చునని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల కోసం ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని పరమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ పి స్ యూ ముధోల్ నియోజకవర్గ నాయకులు నితిన్, అఖిలేష్. నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం 14 జూన్ 2026

## 2028లో మళ్లీ కేసిఆర్ ప్రభుత్వమే అధికారం చేపడుతుంది

### పల్వనూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హరీష్



నర్సాపూర్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుంది రాబోయే 2028 లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పల్వనూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హరీష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తీవ్ర విఫలమైందని రెండు సంవత్సరాల నర గడుస్తున్న వృద్ధులకు వితంతువులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర విఫలమైందని ఆయన అన్నారు 2028 లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని హరీష్ అన్నారు

## వెంకటరత్నం లేని లోటు తీర్చలేనిది :ఎమ్మెల్యే యార్లగడ్డ

### మూల్పూరి కుమారుడ్ని ఫోన్లో పరామర్శించిన యార్లగడ్డ



కృష్ణా జిల్లా:న్నవరం :(వాయిస్ టుడే): కృష్ణాజిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు మూల్పూరి వెంకటరత్నం ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు విచారం వ్యక్తం చేశారు. ఆరుగొలను గ్రామ మాజీ మనసబ్, టిడిపి నాయకులు మూల్పూరి వెంకటరత్నం శనివారం కన్నుమూశారు. వెంకటరత్నం మరణవార్త తెలిసిన వెంటనే అమెరికాలో ఉన్న యార్లగడ్డ వెంకట్రావు ఫోన్ చేసి వెంకటరత్నం కుమారుడు ప్రసాద్ ను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలో వివిధ పదవులను సమర్ధవంతంగా నిర్వహించిన వెంకటరత్నం ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షులుగాను, బాపులపాడు మండల పార్టీ అధ్యక్షులుగాను, అడ్ హాక్ కమిటీ సభ్యులుగాను విభిన్న హోదాల్లో పనిచేసిన ఆయన కడవరకు పార్టీ కోసం అంకితభావంతో, నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. మునసబ్లు గా పనిచేసిన వారిలో ఆఖరి తరం ఈయనే అయివుండొచ్చని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో తన విజయం కోసం గట్టిగా కృషి చేసారని గుర్తుచేసుకున్నారు. ఇటీవల 90 వ పుట్టినరోజు వేడుక జరుపుకున్న వెంకటరత్నంను అదే వేడుకలో చివరిసారిగా కలిసానని అన్నారు. తాను అమెరికా వెళ్లేముందు వెంకటరత్నాన్ని చూడాలనిపించి ఫోన్ చేయగా హైదరాబాద్లో ఉన్నట్లు చెప్పారని అమెరికా నుండి వచ్చిన తరువాత చూసివద్దామనుకునేలోపు దేవుని వద్దకు వెళ్లిపోయారని పేర్కొన్న ఎమ్మెల్యే వెంకట్రావ్ ఫోన్లో మూల్పూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన జోగిపేట్ బిఆర్ఎస్ యువ నాయకులు ఇమ్రాన్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జోగిపేట్ బిఆర్ఎస్ యువ నాయకులు ఇమ్రాన్ మాట్లాడుతూ జోగిపేట్ బిర్ఎస్ పార్టీ కార్యక్రమాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు

## అంగన్వాడీలకు వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వం.. మహిళా సంక్షేమంపై మాటలేనా?

### రెండు నెలల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి

### బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం నాయకుడు బాదావత్ బాలాజీ



వైరా ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా సుమారు 62 వేల మంది అంగన్వాడీ సిబ్బందికి రెండు నెలలుగా వేతనాలు చెల్లించలేని ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతపై పెద్దఎత్తున హామీలు ఇవ్వడం విరుద్ధంగా ఉందని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకుడు బాదావత్ బాలాజీ విమర్శించారు. పెండింగ్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల వేతనాలను తక్షణమే విడుదల చేసి మహిళల పట్ల తమ నిబద్ధతను ప్రభుత్వం నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో బాలాజీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ సిబ్బంది పిల్లల పోషణ, ప్రాథమిక విద్య, గర్భిణీలు మరియు బాలింతల సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి సిబ్బందికి నెలల తరబడి వేతనాలు అందకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీల సేవలను గుర్తించిన బీఆర్ఎస్ ప్రభుత్వం వారి హోదాను అంగన్వాడీ టీచర్లుగా ఉన్నతీకరించి, వేతనాలను గణనీయంగా పెంచింది. ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను పట్టించుకోవడం లేదు" అని బాలాజీ అన్నారు. 2014లో అంగన్వాడీ టీచర్లకు రూ.4,200, హెల్పర్లకు రూ.2,200 వేతనం ఉండేదని, అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీచర్ల వేతనాన్ని రూ.13,650కు, మినీ అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్ల వేతనాలను రూ.7,800కు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభయహస్తం మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్ల వేతనాలను రూ.18 వేల వరకు పెంచడంతో పాటు ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు 30 నెలలు గడిచినా ఆ హామీల అమలులో స్పష్టమైన పురోగతి కనిపించడం లేదని ఆయన ఆరోపించారు. అలాగే అప్గ్రేడ్ చేసిన మినీ అంగన్వాడీ కేంద్రాలను గుర్తించి, సిబ్బంది ఎదుర్కొంటున్న పరిపాలనా మరియు ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైరా నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి, ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని బాదావత్ బాలాజీ డిమాండ్ చేశారు.

## ఈనెల 16న జరిగే మొహర్రం (పీర్ల పండుగ) ఉత్సవాలకు మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి పద్మావతి లకు ఆహ్వానం

హుజూర్ నగర్ : జూన్, 13 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఈనెల 16న హుజూర్ నగర్ లో భారీ ఎత్తున నిర్వహించే మొహర్రం (పీర్ల పండుగ) ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపద్మావతి దంపతులను ఆహ్వానించినట్లు హుజూర్ నగర్ పేర్ల ముజావర్ షేక్ సైదా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా మొహర్రం (పీర్ల పండుగ) ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారన్నారు. హిందూ, ముస్లిం అని తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసి భక్తి శ్రద్ధలతో నిర్వహించే పవిత్రమైన మొహర్రం (పీర్ల పండుగ) ఉత్సవాలు ఈ నెల 16వ తేదీన ప్రారంభమై 26వ తేదీన ముగియనున్నట్లు తెలిపారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, వారి చేతుల మీదుగా ఉత్సవాలను ప్రారంభించాలని కోరారు. శనివారం హుజూర్నగర్ పీర్ల ముజావర్ షేక్ సైదా హైదరాబాద్లోని మంత్రి ఉత్తమ్ నివాసానికి వెళ్లి ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులను ఉత్సవాలకు హాజరై పండుగను ప్రారంభించవలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేయడంతో పాటు, పండుగ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాన్ని మంత్రి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముజావర్ షేక్ నాగుల్ మీరా,ముజావర్ షేక్ మీరా పాషా , హుజూర్నగర్ 19 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పల్లపుదాసు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







## "సర్కారు బడి ముద్దు" నినాదాలతో బూచి నెల్లిలో బడిబాట కార్యక్రమం

ఝరాసంగం జూన్ 13(వాయిస్ టుడే) : జహీరాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూచి నెల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ మాణయ్య, గ్రామ సర్పంచ్ శ్రీమతి సునీత శ్రీనివాస్, గ్రామ సెక్రటరీ శ్రీమతి అంబికా, ఫీల్డ్ అసిస్టెంట్ హేమలత, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం భాగంగా గ్రామంలోని రైతు కూలీలు, ఉపాధి హామీ పథకం మహిళలు, డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయులతో పాటు మహిళా సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం "అమ్మ ఆదర్శ పాఠశాలలు" ద్వారా మహిళలకు చైర్పర్సన్ బాధ్యతలు అప్పగించిందని తెలిపారు...ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు బోధిస్తున్నారని, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను గ్రూపులుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కృషి ఫలితంగా 2026లో 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రతిభ కనబర్చారని తెలిపారు...గ్రామ సర్పంచ్ సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలు తప్పని, ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు...ఈ సందర్భంగా "సర్కారు బడి ముద్దు -- ప్రైవేటు బడి వద్దు" అనే నినాదాలు ప్రతిధ్వనించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాలయ్య, గోపాల్, సురేష్ బాబు, నర్సింలు, సంజీవ్ కుమార్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య, ద్వేషపూరిత పోస్టులు చేసిన వ్యక్తి అరెస్ట్

### నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్13: నిర్మల్ జిల్లా నిర్మల్ పట్టణానికి చెందిన అంబేకార్ వర ప్రసాద్ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికల ద్వారా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, ప్రభుత్వ పథకాలపై అసత్య, ద్వేషపూరిత,రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేస్తూ వైరల్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పిర్యాదుదారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా, నిందితుడు వివిధ రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు, శత్రుత్వాలు పెరిగేలా, ప్రజల్లో అపోహలు సృష్టించేలా, ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు నిర్ధారణ అయింది. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసి, నేరానికి ఉపయోగించిన మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని, అనంతరం రిమాండ్కు తరలించడమైనది. ఈ సందర్భంగా కేసు ఛేదనలో కృషి చేసిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ బి.సమ్మయ్యను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ అభినందించారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు

### సీతంపేటలో వివో,గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



హన్మకొండ,వాయిస్ టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పేర్కొన్నారు. హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో వివో భవనం మరియు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడంతో పాటు సామాజిక,అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పాలనకు కేంద్ర బిందువులుగా,వివో భవనాలు గ్రామ ప్రజల సామాజిక అవసరాలకు ఉపయోగపడే విధంగా నిర్మిస్తున్నామని చెప్పారు. సీతంపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు,గ్రామ పెద్దలు,మహిళ సంఘాలు,యువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ మృతి



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జూన్ 13 జడ్చర్ల: నవాబుపేట మండల పరిధిలోని కూచూరుగ్రామంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు వివరాలు ప్రకారం కూచూరు గ్రామానికి చెందిన ప్రభాకర్ ,వయసు34 సంవత్సరాలు వృత్తి లారీ డ్రైవర్ గత నాలుగు సంవత్సరాల కింద మహేశ్వరం మండల్ నాగారం గ్రామానికి చెందిన లంబాడి పద్మమ్మ మహిళను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు మళ్లీ అదే గ్రామానికి చెందిన మాదిగ జోగు జయమ్మ తో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో అది తెలిసిన భార్య పద్మమ్మ విడాకులు ఇచ్చి వెళ్లిపోయింది, అప్పటినుంచి జయమ్మ తో సహజీవనం చేస్తూ ఉండేవాడు శనివారం గ్రామానికి చెందిన శంకరయ్య వ్యవసాయ పొలంలో చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు చావుకు కారణం అయిన కారణమైన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని తండ్రి కర్రె చెన్నయ్య ఫిర్యాదు చేశాడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు



## వలీమా విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్

ఝరాసంగం జూన్13 (వాయిస్ టుడే) : కోహీర్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మహమ్మద్ వహీద్ అలీ కుమారులు మహమ్మద్ వాజిద్, మహమ్మద్ జావీద్ ల వలీమా విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన దంపతులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు షంషీర్ అలీ, కౌన్సిలర్ అహ్మద్, మాజీ ఎంపీపీ షౌకత్, మాజీ వైస్ ఎంపీపీ షాకిర్ అలీ, డైరెక్టర్ సత్తార్, కోహీర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముజఫ్ఫర్లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## వలీమా వేడుకలో పాల్గొన్న సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, తన్వీర్

వాయిస్ టుడే ఝరాసంగం జూన్ 13: మొగుడంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుతుబుద్దీన్ కుమారుడి వలీమా (వివాహ విందు) శుభకార్యంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకకు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి, టీజీఐడీసీ (౧+×ఐజ) మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో సీడీసీ (జఐజ) చైర్మన్ మోబిన్, మున్సిపల్ చైర్మన్ యూనస్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కౌన్సిలర్లు జహంగీర్, అరుణ్, జమీల్, అతీక్, జావీద్, జాఫర్, అక్రమ్ పాల్గొన్నారు. అలాగే ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు, జహీరాబాద్ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్, హర్షవర్ధన్ రెడ్డి, బీజీ సందీప్, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ



హుజూర్నగర్: జూన్, 13 (వాయిస్ టుడే ప్రతినిధి)బీ హుజూర్ నగర్ మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శనివారం హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, 19వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ మాట్లాడుతూ వార్డులో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల గురించి మంత్రికి వివరించారు.19వ వార్డు సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుండి తగిన నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. వార్డులోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు అందజేశారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**